విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా



ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేసిన నేదురుమల్లి

విశాలాంధ్ర-రాపూరు : రాపూరు మండ లంలోని శానయపాళెం సచివాలయ పరిధి లో గడప గడప కు మన ప్రభుత్వం కార్య క్రమములో పాల్గొనేందుకు రా పూరు లోని తెలుగు గంగ అతిథిగృహంలో బసచెసిన ఆంధ్ర రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్, తిరుపతి జిల్లా వై ఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు మ రియు వెంకటగిరి నియోజవర్గ వైయస్ఆర్సిపి పార్టీ సమన్వ యకర్త నేదురు మల్లి రామ్ కు మార్ రెడ్డి ముఖ్యమంత్రి సహా యనిధి చెక్కులను రాపూరు మండలంలోని సంక్రాంతి పల్లి గ్రామానికి చెందిన కొప్పల సుజాత,కలు మండలం కలువాయి గ్రామానికి చెందిన చల్ల రమాదేవి వీరికి రూ 5,30, 000 రూపాయలు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాపూరు పట్టణ స్థానికులు వైఎస్ఆర్ సిపి రాష్ట్ర రైతు సంఘ ప్రదాన కార్యదర్శి బత్తిన పట్టాభిరామిరెడ్డి, వైస్ ఎంపిపి పోలంరెడ్డి పెంచల రెడ్డి,మండల జెసిఎస్ ఇంచార్జి దందోలు లక్ష్మీనారయణ రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల నాయకులు దుగ్గిరెడ్డి నరసింహారెడ్డి, సిద్దవరం మాజీ సర్పంచ్ కయ్యూరి మొరళీ మోహన్ రెడ్డి, తెగచర్ల స్థానికులు మండల నాయకులు బొద్దు మధుసూధన రెడ్డి,జోరెపల్లి స్థానికులు మండల నాయకులు రాఘవ రెడ్డి, రాపూరు మండల మైనారిటీ నాయకులు డాక్టర్ ఖాదర్ బాషా, బొజ్జనపల్లి నాయకులు కృష్ణా రెడ్డి,ఏపూరు స్థానిక నాయకులు వరబాబు తదితరులు పా ల్గొన్నారు.

బాల సదన్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించిన కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నగ రంలోని నీలగిరి సంఘం తెలుగుగంగ ప్రాజెక్టుఅతిథిగృహంప్రాంగణంలో బాల సదన్భవననిర్మాణానికిస్థలాన్నిజిల్లా కలె క్టర్ ఎం హరి నారాయణన్ పరిశీలిం చారు.బుధవారంతెలుగు గంగ ప్రాజెక్టు అతిథిగృహప్రాంగణంలో బాలసదన్ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారుభద్రతాపరంగాఎటువంటి ఇబ్బందులు లేకుండా, అన్నివిధాల అనుకూలమైన సుమారు 50సెంట్లు స్థలాన్ని బాల సదన్నిర్మాణానికి కేటాయించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు సిఎస్ఆర్ నిధులతో ఈ భవనాన్ని నిర్మించనున్నారు. కలెక్టర్ వెంట నెల్లూరు రూరల్ తాసిల్దార్ సోమ్లానాయక్, సర్వేయర్ ఏడుకొండలు ఉన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించిన మేయర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:మార్షల్ ఆర్ట్స్ విభాగంలో రాష్ట్ర స్థాయి స్కోయి పోటీల్లో ఫస్ట్ లెవెల్ కు క్వాలిఫై అయ్యి సెకండ్ లెవెల్ కు ఎంపికైన నెల్లూరు నగరంలోని స్థానిక గుప్తా పార్క్ సెంటర్ బ్రాంచ్ చైతన్య స్కూల్ విద్యార్థిని విద్యార్థులను నగర పాలక సంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్ అభినందించారు. కార్యాలయంలో ని మేయర్ ఛాంబర్ లో బుధవారం విద్యార్థులు మేయర్ ను కలుసుకుని శుభాకాంక్షలు అందుకున్నారు. క్వాలిఫై పోటీల్లో విద్యార్థులు సాధించిన పతకాలు, ప్రశంసా పత్రాలను మేయర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ 4, 5 తరగతులు చదువుతున్న విద్యార్థులు క్రీడల్లో మంచి ప్రతిభ కనబరిచారని, భవిష్యత్తులో ఇలాంటి అవార్డులు ప్రభుత్వానికి తీసుకురావాలని సూచించారు. ముఖ్యమంత్రి ఉన్నత ఆలోచనలతో రూపొందిస్తున్న "ఆడుదాం ఆంధ్రా" కార్యక్రమంలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని మేయర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీ ప్రియ, ఏజీఎం కొండారెడ్డి, కరాటే మాస్టర్ ఇబ్రహీం, కరిముల్లా, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

దేశంలో మొట్టమొదటి కార్మిక సంఘం " ఏఐటీయూసీ "

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ :భారతదేశంలో మొట్టమొదటి కార్మి క సంఘం ఏఐటీయూసీ అని సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి బి. సురేష్ బాబు అన్నారు. పట్టణంలోని ప్రశాం తి నగర్ కాలనీలో ఏఐటీయూసీ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏఐటియుసి నియోజక వర్గ గౌరవ అధ్యక్షులు పి. బాలకోటయ్య అధ్యక్షతన ఏఐటీ యూసీ 104వ ఆవిర్భావ దినోత్స వం జరిగింది. ఈ సందర్భంగా బి.సురేష్ బాబు మాట్లాడుతూ 1920 లో ఏఐటియుసి ఆవిర్భవించిదని, నాటి నుండి కార్మికుల కోసం అనేక పోరాటాలు చేసి విజయవంతం చేసిన ఘనత ఏఐటియుసి దేనని ఆయన అన్నారు. 1920 అక్టోబర్ 31 న బొంబాయిలో లాలా లజపతిరాయ్, జోసెఫ్ బాప్టిస్టా, ఎన్. ఎం జోషి, దివాన్ చమన్ లాల్ మరికొంత మంది దేశ స్వాతంత్రం పోరాటంలో పాల్గొన్న నేతలు ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటియుసి) స్థాపించడంలో ముఖ్యపాత్ర వహించారని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వంలో బిజెపి వచ్చిన నాటిని కార్మికులను దెబ్బతీసే విధంగా ఏఐటీయూసీ సాధించిన చట్టాలను అమలు చేయకుండా కార్మికులను చిన్నచూపు చూస్తూ వారి హక్కులను కాలరాసే విధంగా అనేక ప్రయత్నాలు చేస్తుందని ఆయన ఆరోపించారు. కార్మికులు తమ హక్కులను కాపాడుకునేందుకు బిజెపిని గద్దె దించే విధంగా పోరాటాలు చేయాల్సిన అవసరం ఉన్నది అని, దానికి కార్మికులందరు ఏకమై సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి వై ఆనందమోహన్, భవన నిర్మాణ కార్మికనాయకులు నత్తా రామారావు, భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు మహేష్, మధు, పాల్గొన్నారు.

రోడ్డును వదిలి అడవిలోకి దూసుకెళ్లిన కారు

విశాలాంధ్ర - కావలి : రూరల్ మండలం సిరిపురం క్రాస్ రోడ్ సమీపంలో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. లింగసముద్రం నుండి కావలికి వస్తున్న కారు అదుపుతప్పి పక్కనే ఉన్న అడవిలోకి దూసుకెళ్ళింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురికి గాయాలయ్యాయి. కావలి ఏరియా వైద్యశాలలో బాధితులు చికిత్స పొందుతున్నారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పొట్టి శ్రీరాములు నెల్లూరు వాసి కావడం మన గర్వకారణం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవంలో వక్తల అభిభాషణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఆంధ్రరాష్ట్ర ఆవిర్భావానికి కృషిచేసి అసువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాలు మరవలేనిదని, ప్రజల మనస్సుల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ అన్నారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రఅవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ వెంకటేశ్వర కస్తూర్బ కళాక్షేత్రంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, నెల్లూరు నగరం మేయర్ పోట్లూరి స్రవంతి, నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్, అసిస్టెంట్ కలెక్టర్ సంజనా సింహ, జిల్లా రెవెన్యూ అధికారి లవన్న, ఆర్డిఓ మలోలతో కలసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ శ్రీ పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16న మద్రాసులో జన్మించడం జరిగిందన్నారు. అప్పట్లో మద్రాసు రాష్ట్రంలో నివసిస్తున్న తెలుగువారికి మద్రాశీయులుగా గుర్తింపు వుండేదన్నారు. తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం వుండాలని శ్రీ పొట్టి శ్రీరాములుఆమర నిరాహార దీక్ష చేసి 1952లో అసువులుబాశారన్నారు. ఆయన ప్రాణ త్యాగ ఫలితంగా 1953లో ప్రత్యేక తెలుగు రాష్ట్ర ఏర్పాటు కావడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ మాట్లాడుతూ, తెలుగు భాష కోసం తెలుగు ప్రజల కోసం ఆంధ్రరాష్ట్ర ఆవిర్భావానికి ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు జిల్లా వాసులు కావడం మనకెంతో గర్వకారణమని, శ్రీ పొట్టి శ్రీరాములు జన్మించిన ఈ జిల్లాలో కలెక్టర్ గా పనిచేయటానికి అవకాశం కల్గడం ఎంతో గర్వంగా వుందన్నారు.1953 సంవత్సరంలో కర్నూలు రాజధానిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడటం జరిగిందన్నారు.అప్పటి నుండి ప్రతి సంవత్సరం నవంబర్ 1వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాలను ఘనంగా జరుపుకోవడంతో పాటుశ్రీ పొట్టి శ్రీరాములు త్యాగాన్నిస్మరించుకోవడం జరుగుచున్నదన్నారు.నెల్లూరు నగరం మేయర్ పొట్లూరి స్రవంతి మాట్లాడుతూ, తెలుగు వారంతా ఒకే రాష్ట్రంలో జీవించాలన్న లక్ష్యంతో ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించి అమరజీవి అయిన మహాపురుషుడు శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదన్నారు. వారిని స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై వుందన్నారు. మాజీ శాసన మండలి సభ్యులు మాదాసు గంగాధరం మాట్లాడుతూ, ప్రాణాలు అర్పించి ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన మహనీయులు శ్రీ పొట్టి శ్రీరాములును ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరం వుందన్నారు.స్వాతంత్ర్య సమర యోధులు కెవిచలమయ్య మాట్లాడుతూ, అమరజీవి పొట్టి శ్రీరాములు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని మహాత్మా గాంధీ మన్ననలు పొందిన గొప్ప వ్యక్తి అన్నారు. ఈ సంధర్భంగా నెల్లూరు నగరంలోని బీసీఆర్ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు, దర్గామిట్ట బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు, బుజబుజ నెల్లూరులోని శేషు ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు, కొడవలూరు మండలం, చంద్రశేఖర్పురం గిరిజన లేకలవ్య రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు, ఇందుకూరుపేటలోని గిరిజన రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన సంగీతనృత్య కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ముఖ్యంగా ఇందుకూరుపేటవిద్యార్థులు చేసిన ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జడ్పీ సిఈఓ చిరంజీవి, డిఆర్డిఏ, ద్వామా, ఐసిడిఎస్ పిడిలు సాంబశివారెడ్డి, వెంకట్రావు, హేన సుజన, డిఇఓ గంగా భవానీ, డిటిసి బి.చందర్ఐటిడిఏ పిఓ మందా రాణి, జిల్లా బీసీవెల్ఫేర్అధికారి వెంకటయ్య, జిల్లా వ్యవసాయ శాఖాధికారి సుధాకర్ రాజు,వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థిని విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్నికాపాడండి..ప్రజాస్వామ్యాన్నిపరిరక్షించండి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నందిపోగు రమణయ్య పిలుపు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : జిల్లావ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలోరాజ్యాంగాన్నికాపాడండిప్రజాస్వామ్యాన్నిరక్షించండిఅనిరౌండ్ టేబుల్ సమావేశం కోవూరులోని ఎన్జీవో హోంలో బుధవారం జరిగింది. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నందిపోగు రమణయ్య మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలో వచ్చిన తర్వాత అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చాలి అని దురుద్దేశంతో బిజెపి పాలిత రాష్ట్రాలలో ముస్లింల పైన క్రిస్టియన్ల పైన దాడులు చేస్తూ ఈ దేశంలో హిందువులు మాత్రమే ఉండాలని ప్రజలనుభయభ్రాంతులకు గురి చేస్తున్నారు. బిజెపి అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లలో దేశ వ్యాప్తంగా ఎన్నో దారుణాలు చోటుచేసుకున్నాయి. ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుందన్నారు. దేశ సంపద కార్పోరేట్ శక్తులకు దారాదత్తంచేస్తూ దేశాన్ని సర్వనాశనంచేస్తున్నారు. బిజెపిచేసే దారుణాలపై ప్రశ్నిస్తే దేశద్రోహం కేసు పిడి యాక్ట్ పెట్టడం ఎన్ఐఏ దాడులు చేయించడం వివిధ రకాలుగా రాజకీయనాయకులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. నేటి సమాజంలోదుర్మార్గంగావ్యవహరిస్తున్నబిజెపి లాంటి మతోన్మాద పార్టీలను ఈదేశంనుండి బ్రిటిష్ వారిని తరిమినట్టు తరిమేయాలి లేకుంటే దేశం ప్రజలుఅందరూప్రమాదంలో పడతారన్నారు. అన్ని పార్టీలు లౌకికవాదులు ఏకమై రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం అని భవిష్యత్తు కార్యాచరణ పోరాటాలు చేయాలని అఖిలపక్ష నాయకులు రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానాలు చేశారు. అందులో భాగంగా ఈనెల 6వ తేదీ కోవూరు లోని బజార్ సెంటర్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు అన్ని రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ చేయాలని తీర్మానించారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కొవ్వూరు నియోజకవర్గ కార్యదర్శి మున్వర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కామేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ సిరాజ్, సిపిఐ కోవూరు మండల కార్యదర్శి ఎస్దాని, టిడిపి నాయకులు మల్లారెడ్డి, సిపిఎం నాయకులు చాంద్ బాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుంజి కాసిం, జనసేన నాయకులు మున్వర్ భాష, ఓర్ హక్కుల సంఘం జిల్లా నాయకులు ఎల్లంకి వెంకటేశ్వర్లు ప్రజా నాట్య మండలి నాయకులు సీనయ్య, వడ్డెర సంక్షేమసంఘం నాయకులు గుంజి గోపి తదితరులు పాల్గొన్నారు.

8న రాష్ట్ర వ్యాప్త విద్యా సంస్థల బంద్

గోడ పత్రికను ఆవిష్కరించిన విద్యార్థి సంఘాలు

విశాలాంధ్ర - కావలి : కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం, విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం ఈ నెల 8న తలపెట్టిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో పెద్దపవని రోడ్డులోని విక్రమ సింహపురి యూనివర్సిటీ పీజీ కాలేజీ వద్ద గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్కె మస్తాన్, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ ఎస్ కే మున్నా, డివైఎఫ్ఐ కావలి పట్టణ సెక్రెటరీ పసుపులేటి పెంచల నరసింహం, ఎస్ఎఫ్ఐ నాయకులు రాకేష్, ఏఐఎస్ఎఫ్ నాయకులు దినేష్ మాట్లాడుతూ అనేక మంది విద్యార్థి, యువజన నాయకులు 32 మంది ప్రాణ త్యాగాలతో ఏర్పాటైన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణకు పూనుకోవడాన్ని నిరసిస్తూ జరుగుతున్న పోరాటం నవంబర్ 8 నాటికి వెయ్యి రోజులు పూర్తి అవుతున్న సందర్భంగా వామపక్ష, విద్యార్థి, యువజన సంఘాలు రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యక్ష ఆందోళనలో పాల్గొనడంతో పాటు నవంబర్ 8వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా కేజీ నుండి పీజీ వరకు విద్యాసంస్థల బంద్ కి పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. లాభాలు వస్తున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలనే ఆలోచనను వెంటనే విరమించుకోవాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ ఫ్యాక్టరీ అనుబంధంగా ఇనుము, గనులు కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షలాది మందికి ఉపయోగపడుతున్న విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ పోరాడిన అమరవీరుల త్యాగాలు స్ఫూర్తితో విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం అన్ని వర్గాల ప్రజలను ఐక్యం చేస్తామన్నారు. రాయలసీమ ప్రాంతం కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని విభజన చట్టంలో పేర్కొన్న హామీ ఇంత వరకు ఏ మాత్రం అమలు చేయలేదని తెలిపారు. కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అయితే లక్షలాదిమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని తెలిపారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం రాష్ట్ర విభజన హామీలు అమలు చేయకుండా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నిధులు ఇవ్వకపోయినా, నూతన పరిశ్రమలు ఏర్పాటు వంటి విభజన హామీలు అన్నిటిపై నిర్లక్ష్యం చేస్తూన్నా, రాష్ట్రంలోని బిజెపి నేతలు మోడీని ఎందుకు అడగడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రయోజనాల కంటే ముఖ్యమంత్రికి వ్యక్తిగత ప్రయోజనాలు ఎక్కువ అయ్యాయని ఆరోపించారు. కేసుల భయంతో మోడీ ముందు మోకరి ల్లుతున్నారని అన్నారు. రాష్ట్ర విభజన హామీలలో ప్రధానమైన కడప ఉక్కు ఫ్యాక్టరీ కోసం కేంద్రం ఒక్క పైసా కూడా నిధులు కేటాయిం చకపోవడం సిగ్గుచేటు అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కడప ఉక్కు ఫ్యాక్టరీ కోసం రెండు సార్లు శంకుస్థాపన చేసినా ఆచరణలో పురోగతి లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి స్థానిక యువతకి ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణ, కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం విద్యార్థి యువజన సం ఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. నవంబర్ 8వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా కేజీ టు పేజీ వరకు జరిగే విద్యాసంస్థల బంద్కు కావలి పట్టణంలోని ప్రైవేట్ స్కూల్స్, ప్రైవేట్ కాలేజీల యాజ మాన్యం, ప్రతి ఒక్కరూ మద్దతు తెలిపి బంద్ కు సహకరించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐ ఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఏవైఎస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్డిసిసిబిని సద్వినియోగం చేసుకోండి

రేపు బ్యాంకు బ్రాంచ్ ప్రారంభం..సీఈవో సరిత

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట :ఏఎస్ పేట మండల కేంద్రంలో ఈనెల మూడవ తేదీన ప్రారంభించనున్న నెల్లూరు జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ బ్రాంచ్ని ఈ ప్రాంత రైతులు ,ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సత్వర బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని ఎన్డీసీసీబీ సీఈవో సరిత తెలిపారు. ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఏఎస్ పేట బ్యాంకు బ్రాంచ్ ని బుధవారం పరిశీలించారు. సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఎన్ డి సి సి బి పరిధిలో సుమారు వంద సంవత్సరాలుగా సేవలు ప్రజలకు అందిస్తున్నారని ఈ ప్రాంత ప్రజల సైతం ఉపయోగించుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంత రైతాంగ%శీ% తో పాటు వివిధ రకాల ప్రజలకు సేవలు అందిస్తామన్నారు. తమ బ్యాంకుల్లో లాకర్ సౌకర్యం ఉన్నదని పెద్దలాకరు సంవత్సరానికి 1500, చిన్నలాకరు సంవత్సరానికి 500 మాత్రమే డిపాజిట్ చెల్లిస్తే చాలు అన్నారు. బంగారు రుణాలకు తక్కువ వడ్డీకి రుణాలు ఇస్తామని అదేవిధంగా పొదుపు గ్రూపు సభ్యులకు సైతం తక్కువ వడ్డీకి ఎక్కువ రుణాలు ఇస్తామన్నారు. మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే మేకపాటి విక్రం రెడ్డి ప్రారంభోత్సవంలో పాల్గొంటారని తెలిపారు. ఆమెతోపాటు ఈ కార్యక్రమంలో డీజి యం ఉషారాణి, ఏజీఎం దయాకర్ రెడ్డి ,డీజీఎం మధుసూదన్ రెడ్డి ,బ్రాంచ్ మేనేజర్ సుబ్బారెడ్డి, కార్యదర్శి రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు విడుదలతో టీడీపీ నేతల సంబరాలు

విశాలాంధ్ర-మనుబోలు: స్కిల్ డెవలప్మెంట్ కేసులో గత 52 రోజులుగా జైల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబును బెయిల్పై మంగళవారం విడుదల కావడంతో మనుబోలు మండలంలోని టిడిపి నేతలు హర్షం వ్యక్తం చేశాయి. మండల వ్యాప్తంగా టిడిపి నాయకులు చంద్రబాబు మధ్యంతర బెయిల్ వచ్చిన సందర్భంగా బాణాసంచా పేల్చి, సీట్లు పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు.మనుబోలులో కన్వీనర్ గాలి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. ఇంకా ఎల్ఎస్ పురం, కాగితాల్పూరు, పిడుగురు పాలెం, తదితర గ్రామంలో పెద్ద ఎత్తున బాణా సంచా పేల్చి టిడిపి శ్రేణులు పంగుగ చేసుకున్నారు. న్యాయమే గెలిచిందని 52 రోజుల అనంతరం చంద్రబాబుకు రావడంపై టిడిపి శ్రేణులు ఆనందోత్సవాలు వ్యక్తం చేశాయి. విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడును ఎలాంటి ఆధారాలు లేకుండా అరెస్టు చేశారని విమర్శించారు. ఆయన కడిగిన ముత్యంలా శాశ్వతంగా బయటికి రావడం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పచ్చిపాల రామిరెడ్డి, చిట్టిబాబు, రాయపాటి కిరణ్, ఉడత విజయ్, చల్ల గిరి, ప్రసాద్ ,సాని వెంకటరమణయ్య,టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్గా లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : పొదలకూరు పట్టణంలోని ప్రభు త్వ జూనియర్ కళాశాల రెగ్యులర్ ప్రిన్సిపాల్గా కె.లక్ష్మీనారాయణ బుధవారం బాధ్యతలు స్వీకరిం చారు. నూతన ప్రిన్సిపాల్ను అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది శాలువా, పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి, విద్యార్థుల ఉతీర్ణత పెంచడానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక,అధ్యపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

తక్కువ ధరలకే నాణ్యమైన పురుగుమందులు

విశాలాంధ్ర-మనుబోలు : రైతులకు తక్కువ ధరల కు నాణ్యత కలిగిన పురుగుమందులు అందించడమే నిచ్చో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యొక్క లక్ష్యమని కంపెనీ సి ఓ ఓ ధరణిజిశెట్టి తెలిపారు. బుధవారం నెల్లూరు జిల్లా మండల కేంద్రమైన మనుబోలులోని శ్రీ రవి ఫర్టిలైజర్స్ ను ఆయన పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ త్వరలో రానున్న వ్యవసాయ సమయాన్ని దృష్టిలో పెటుకుని రైతులు అవగాహనతో వ్యవసాయం చేసుకొని అధిక దిగుబడులు పొందాలని తెలిపారు. నిచ్చో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ పురుగు మందుల వలన వ్యవసాయం చేసుకునే రైతు గాని పశు సంపద కానీ పర్యావరణానికి కానీ ఎటువంటి హానికరం ఉండదన్నారు. అనంతరం కంపెనీ ఆర్ ఎం కృష్ణారెడ్డి మాట్లాడుతూ రైతు శ్రేయస్సు మా కంపెనీ ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఓఓ ధరణి జీ శెట్టినీ శ్రీ రవి ఫర్టిలైజర్స్ యజమాని దామిశెట్టి వెంకట రంగారావు వేదమంత్రాలతో మంగళ వాయిద్యాలతో ఘనస్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఎమ్ శ్రీనివాసులరెడ్డి, మనుబోలు మండల రైతులు సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.

వాహనాలు నిలిపేసిన క్లాప్ డ్రైవర్లు

విశాలాంధ్ర - కావలి : నాలుగు నెలలుగా తమకు రావలసిన జీతాలు చెల్లించాలని కోరుతూ కావలి మున్సిపాలిటీ లో పనిచేసే క్లాప్ డ్రైవర్లు బుధవారం చెత్తను తరలించే వాహనాలు నిలిపివేశారు. చెత్త వాహనాలు నిలిచిపోవడంతో ఇళ్లలో చెత్త పేరుకుపోయింది. రెడ్డి ఎంటర్ ప్రైజెస్ క్లాప్ డ్రైవర్లకు జీతాలు చెల్లిస్తుంది. గత నాలుగు నెలలుగా జీతాలు చెల్లించకపోవడం, ఎప్పుడు చెల్లిస్తారో తెలపకపోవడంతో వారు సమ్మె బాట పట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలి, చాలని జీతాలతో జీవనం సాగిస్తున్నామని, అయినప్పటికీ జీతాల చెల్లింపులో తీవ్ర జాప్యం వలన కుటుంబాలు గడవడం కష్టంగా ఉందన్నారు. వెంటనే యాజమాన్యం స్పందించి జీతాలు విడుదల చేయాలని వారు కోరారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన కావ్య

విశాలాంధ్ర - కావలి : రూరల్ మండలం చెన్నాయపాలెం టీడీపీ మాజీ సర్పంచ్ అరగల కిష్టయ్య - సువర్ణమ్మ దంపతుల కుమారుడు గోపి వివాహ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, ప్రముఖ పారిశ్రామిక వేత్త, కావ్య కృష్ణారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి బుధవారం పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించారు.

చెత్త తరలింపుకు ఎలాంటి అడ్డంకులు లేవు

- మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్

విశాలాంధ్ర - కావలి : కొన్ని సాంకేతిక కారణాల వలన చెత్త తరలించే ఆటోలు ఆగి ఉన్నాయని, అయినప్పటికీ చెత్త తరలింపులో ఎలాంటి ఆటంకాలు లేవని మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్ బుధవారం తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 2, 3, 4, 13, 20, 27, 29, 31, 33, 37 వార్డులలో పురపాలక శానిటేషన్ వర్కర్స్ ద్వారా, పుష్ కార్టుల ద్వారా చెత్త సేకరణ జరుగుచున్నదన్నారు. ఏదైనా కారణాలతో చెత్త సేకరణలో సమస్య ఉన్నట్లయితే సంబందిత సచివాలయ శానిటేషన్ సెక్రటరీ లను, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ లను సంప్రదించి మీ చెత్తను కావలి పురపాలక సంఘ సిబ్బందికి అందించవచ్చని ఆయన తెలిపారు. స్వచ్ఛ కావలి కి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు.

మాన్యావర్ బ్రాండ్‌కు అంబాసిడర్‌గా

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్



విశాలాంధ్ర- నెల్లూరు : భారతదేశంలో పురుషుల ఫ్యాషన్ సెలబ్రేషన్ వేరే బ్రాండ్ అనగానే అందరికి గుర్తుకువచ్చే అగ్రగామి బ్రాండ్ మాన్యావర్. అలాంటి ఈ బ్రాండ్ ఇప్పుడు తమ బ్రాండ్ అంబాసిడర్ గా గ్లోబల్ స్టార్ రామ్ చరణ్‌ను ప్రకటించింది. ఇది పెళ్లిళ్లు,పండుగల సీజన్.ఈసీజన్లో తమ ఉత్పత్తులను మరింత మందికి చేరవేసేందుకు కొత్త క్యాంపెయిన్ను మాన్యావర్. మొదలుపెట్టింది. సమకాలీన భారతదేశ యొక్క స్వరూ పాన్ని... ఇంకా చెప్పాలంటే దేశం సంస్కృతి సంప్రదాయలను ప్రతిబింబించేలా ఉంటారు రామ్ చరణ్. ఆయన ఎలా అయితే మన సంప్రదా యాలకు నిలువుటద్దంలా కన్పిస్తారో, అలాగ మాన్యా వర్ కూడా అలాంటి ఆలోచనలతోనే ఎల్లప్పుడూ ముందుకువెళ్తుంటుంది.అంతేకాకుండా రామ్ చరణ్ తేజస్సు అపారమైన ప్రజాదరణ మాన్యావర్ యొక్క గొప్ప సాంస్కృతిక సౌందర్యం, వారసత్వానికి వినూత్న కోణాన్ని తీసుకువస్తాయి.ఈ సందర్భంగా గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ మాట్లాడుతూ, "భారతదేశంలో పండుగ సీజన్ లో పురుషులు వేసుకునే దుస్తులు అనగానే గుర్తొచ్చే వన్ అండ్ ఓన్లీ మాన్యావర్. అలాంటి మాన్యావర్ బ్రాండ్తో అను బంధం కలిగి ఉన్నందుకు నాకు చాలా ఆనందంగా ఉంది. ఆవిష్కరణ, సంప్రదాయం కుటుంబ విలువలకు మాన్యావర్ అత్యంత ప్రాధాన్యతను ఇస్తుంది. నేను కూడా అంతే. ఈ భాగస్వామ్యం నాకు చాలా ప్రత్యేకమైంది. వివాహాలు ఉత్సవాలు జరుపుకోవడం ఎల్లప్పుడూ గర్వం ఆనందాన్ని కలిగిస్తుం దన్నారు. ఆయన వేదాంత్ ఫ్యాషన్స్ లిమిటెడ్ చీఫ్ రెవిన్యూ ఆఫీసర్ వేదాంత్ మోడీ మాట్లాడుతూ "రామ్ చరణ్ను మాన్యావర్ కుటుంబానికి స్వాగతించడం మాకు గౌరవంగా ఉంది. భారతదేశ ప్రేక్షకుల్లో ఆయనకున్న క్రేజ్, చరిష్మా, ఆకర్షణ గ్లోబల్ అప్పీల్ మాన్యావర్ డ్రెస్సింగ్ దృష్టితో సంపూర్ణంగా సరిపోతాయి. రామ్ చరణ్, మా ప్రేక్షకులతో నిష్కళంకమైన అనుబంధాన్ని కలిగి ఉంటాడని మేము విశ్వసిస్తున్నామని అన్నారు.

అమరజీవికి నివాళులు అర్పించిన జనసేన

విశాలాంధ్ర - కావలి : ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సంద ర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములుకు జనసేన పార్టీ నాయకులు, కాపు సంక్షేమ సేన నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. బుధవారం పట్టణంలోని అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, ఆయన చేసిన సేవలను కొని యాడారు. ఈ కార్యక్రమంలో జనసేన కావలి నియోజకవర్గ ఇంచార్జి అలహరి సుధాకర్, జిల్లా కార్యదర్శి సమ్మను వెంకటసుబ్బయ్య, పోబ్బా సాయి విఠల్, సాదు శ్రీధర్, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఆలా శ్రీనాథ్, గుడిపల్లి వెంకయ్య, కిష్టయ్య, గాదం శెట్టి రవి, నాగార్జున, కిషోర్, ఆనాల బ్రహ్మయ్య, పోలయ్య, తిరుమల శెట్టి సాయి, తిరుమల శెట్టి సుధీర్, మామిడాల ఆనంద్, మల్లి, రాజా, జిలాని, ఆది, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు నాయకత్వానికి జన నిరాజనాలు..కృష్ణారెడ్డి

విశాలాంధ్ర - కావలి : తెలుగుదేశం అధినేత, మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు నాయకత్వానికి జనం నిరాజనాలు పడుతున్నారని తెలుగుదేశం నాయకుడు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి బుధవారం పేర్కొన్నారు. ముందుగా ఆంధ్ర రాష్ట్ర అవతరణకు కృషి చేసిన పొట్టి శ్రీరాములు సేవలను ఆయన కొనియాడారు. ఆయనకు నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు వెంట జన సముద్రమై ప్రజానీకం నడిచారని, జైలు గది నుండి జనం గుండెల్లోకి 15 గంటల పాటు నిర్విరామ ప్రయాణం చేశారన్నారు. చంద్రబాబుకు దారిపొడవునా కనీవినీ ఎరుగని రీతిలో ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. చంద్రబాబుకు తోడుగా నిలిచిన తెలుగు ప్రజలు, వివిధ పార్టీల నేతలు, టీడీపీ నేతలు కార్యకర్తలకు కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నానని ఆయన తెలిపారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ జగనన్న ధ్యేయం :ముప్పవరపు కిషోర్

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం స్థానిక నల్లమల్లి వారి తోట సచివాలయం పరిధి లోని వార్డ్ 4-5 బృందావనం వద్ద జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జెసియస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి గడపకు ఆరోగ్య సురక్ష శిబిరం ద్వారా వైద్య సేవలు అందించే కార్యక్రమం కొనసాగుతుందన్నారు.కందుకూరు అర్బన్ పరిధిలోని ప్రతి సచివాలయం వద్ద క్యాంపు ఏర్పాటు చేసి ఆరోగ్య నిపుణులు చేత పలురకాల వైద్య పరీక్షలు నిర్వహించే విధంగా ఎమ్మెల్యే మానుగుంట మహీధరరెడ్డి చర్యలు తీసుకున్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ చంద్ర మోహన్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం వద్ద జనరల్ వైద్య పరీక్షలు, పిల్లల వైద్య నిపుణులు స్త్రీల వైద్య నిపుణులు కంటి వైద్య నిపుణులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ డియా రమేష్ కృష్ణ బలిజ సంఘం రాష్ట్ర డైరెక్టర్ పాశం కొండయ్య కుమారి జనార్దన టెంపుల్ చైర్మన్ రావులకొల్లు బ్రహ్మానందం సచివాలయం కన్వీనర్లు చనమాల కోటేశ్వరరావు చీమకుర్తి కృష్ణా రెడ్డి నాగమణి కందుకూరి శ్రీనివాస దీక్షితులు అడ్మిన్ సెక్రటరీ సుబ్బారావు పార్టీ నాయకులు శరత్ ఇనకొల్లు మస్తానయ్య పంది. నరసింహం వాలంటీర్లు గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములుకు ఆర్య వైశ్యుల నివాళి

విశాలాంధ్ర - కావలి : ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్య వైశ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగువారందరూ ఒకే రాష్ట్రంలో ఉండాలని 58 రోజులు ఆమరణ దీక్ష చేసి రాష్ట్ర సాధన కోసం ప్రాణం త్యాగం చేసినటువంటి మహనీయుడని అన్నారు. ప్రతి ఒక్కరూ అమరజీవి ఆశయాలకోసం పని చేయాలని అన్నారు. ఆయన నడయాడిన జువ్వలదిన్నె ప్రాంతం కావలి నియోజక వర్గంలో ఉన్నందున ఆ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా, ఫిషింగ్ హార్బర్ గా ఇంకా అనేక అభివృద్ధి కార్యక్రమాలతో స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తిరువీధి ప్రసాద్, కనమర్ల పూడి నారాయణ, డాక్టర్ మనోహర్ బాబు, చీదెళ్ల కిషోర్, నల్లూరి రమేష్, పాదర్తి నాగరాజు, నాగాచారి, గొల్ల సుధాకర్, నాయబ్, ఓరుగంటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలని..

సెయిల్ థర్మల్ ప్రాజెక్టు ఎదుట ఆందోళన

విశాలాంధ్ర-ముత్తుకూరు : సెయిల్ థర్మల్ విద్యుత్ ప్రాజెక్టు ఎదుట స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలంటూ నేలటూరు పంచాయతీ యువకులు బుధవారం ఆందోళన చేశారు. స్థానిక వైసిపి యువ నాయకులు స్వీపారెడ్డి జానకి రామిరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక యువకులు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆందోళన దిగారు. ఈ సందర్భంగా జానకిరామిరెడ్డి మాట్లాడుతూ 2014లో ఈ థర్మల్ ప్రాజెక్ట్ నిర్మాణం చేయడం జరిగింది అన్నారు. నేలటూరు పాలింపు చెందిన మత్స్యకారులకు కేవలం ఐదు ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారన్నారు. రోజు వేల టన్నుల బొగ్గును కాల్చి ఆ కాలుష్యాన్ని మింగుతున్న తమకు ఉద్యోగ అవకాశాలు ప్రాజెక్టులో కల్పించకుండా స్థానికేతరులకు ఉద్యో గాలు కల్పించడం ఏమిటని ప్రశ్నించారు. ప్రాజెక్టు ఏర్పాటు అయినప్పుడు ఇచ్చిన ఒక్క హామీని కూడా ప్రాజెక్టు యాజమాన్యం నెరవేర్చలేదన్నారు. ఇప్పటికీ మూడు యాజమాన్యాలు మారిన తమ బతుకులు మాత్రం మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 75% స్థానికులకు ఉద్యోగ అవకాశాలు ప్రైవేట్ రంగంలో కల్పిస్తామని చట్టం చేసిన ఈ ప్రాజెక్టు యాజమాన్యం పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. తాము గత నాలుగేళ్లుగా ప్రాజెక్టు చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న ఇదిగో చేస్తాం అంటూ సర్ది చెప్పి పంపడం తప్పితే ఒక్కరికి కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించలేదన్నారు. పంచాయతీలు బీటెక్, డిగ్రీలు, ఐటిఐ లు చేసి నిరుద్యోగులుగా ఉన్నారన్నారు. తమ గ్రామంలోని యువత ఉద్యోగ అవకాశాలు కల్పించే వరకు తాము ఈ ఆందోళన కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలటూరు పాలెం కు చెందిన శ్రీనివాసులు, మేకల శ్రీనివాసులు, నెలలు దళితవాడకు చెందిన నాగేశ్వరరావు, పంచాయతీ పరిధిలోని నిరుద్యోగులైన యువత పాల్గొన్నారు. ఈ ఆందోళనతో ప్రాజెక్టుకు వచ్చి ఫ్లై యాష్ ను తీసుకుని వెళ్లే బర్గర్లు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.

జగనన్న ఆరోగ్య సురక్షలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని 39, 40 వార్డ్ లకు సంబంధించి బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రవేశ పెట్టారన్నారు. అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములకు వేమిరెడ్డిఘన నివాళి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: వైసీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నెల్లూరులోని తన కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అమర జీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.ఆంధ్ర రాష్ట్రం కోసం తన ప్రాణాన్ని పనంగా పెట్టిన వ్యక్తి పొట్టి శ్రీ రాములు అని అన్నారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన త్యాగం ఫలితంగానే1956 నవంబర్1న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పడిందని చెప్పారు. పొట్టి శ్రీరాములు వంటి వారి జీవితంనేటి యువతకు ఆదర్శమని, అలాంటి మహోత్ముల అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ పయనించాల్సిన అవసరం ఉందన్నారు. పొట్టి శ్రీరాములు సాధించి పెట్టిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం శ్రమిస్తున్నారని ఈసందర్భంగా అన్నారు అనేక విప్లవాత్మక పథకాలు, పాలనతో సరికొత్త ఒరవడి సృష్టించారని వివరించారు పేదబడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్న సీఎం జగన్‌కి ప్రతి ఒక్కరూ అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.

పొట్టి శ్రీరాములకు ఘన నివాళులు

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల కేంద్రమైన ఉలవపాడులో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆర్యవైశ్య నాయకులు పోకురి శ్రీధర్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం కోసం తన ప్రాణాన్ని పనంగా పెట్టిన వ్యక్తి పొట్టి శ్రీ రాములు అని అన్నారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన త్యాగం ఫలితంగానే1956 నవంబర్ 1న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పడిందని చెప్పారు. పొట్టి శ్రీరాములు వంటి వారి జీవితంనేటి యువతకు ఆదర్శమని, అలాంటి మహోత్ముల అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ పయనించాల్సిన అవసరం ఉందన్నారు ఈ కార్యక్రమంలో పలువురు ఆర్య వైశ్య,వాసవి కల్బ్ సభ్యులు పాల్గొన్నారు.

కందుకూరు పట్టణంలో ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, నియోజకవర్గ వాణిజ్యభాగం అధ్యక్షుడు మోదడుగు వెంకటేశ్వర్లు కొత్తూరు వెంకట సుధాకర్, కొత్త వెంకటేశ్వర్లు, ఇమిడిశెట్టి సుబ్బరాయుడు, పచ్చిశెట్టి రాజా, గోచిపాతల మోషే సయ్యద్ జియావుద్దీన్, కరిముల్లా, గుమ్మడి బ్రహ్మయ్య ఇతర నాయకులు పాల్గొన్నారు.

సంకేత భాషా వెర్షన్ విడుదల హర్షనీయం

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ :విక్స్ కాఫ్ డ్రాప్స్ ప్రత్యేక సంకేత భాష వెర్షన్‌లో విక్స్ ఖోల్ ఇండియా బోల్చీర్ గీతం విడుదల హర్షనీయమని, కేటగిరి లీడర్ సాహిల్ సేది బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల మొదటిలో యువరాజ్ సింగ్‌తో కలిసి ప్రారంభించారని తెలిపారు. విక్స్ ఖోల్ ఇండియా బోల్ చీర్ గీతం భారతదేశపు కోట్ల వాయిస్ ఛాంపియన్‌ల శక్తిని ప్రదర్శించిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. వినికిడి లోపం ఉన్న 6.3 కోట్ల మంది క్రికెట్ అభిమానుల కోసం ఇండియా సైనింగ్ హ్యాండ్స్‌తో కలిసి ప్రత్యేక భారతీయ సంకేత భాషా గీతాన్ని విక్స్ రూపొందించింది అని తెలిపారు. దేశానికి ఖిచ్ ఖిచ్ రహిత స్వరాన్ని అందించాలనే తన నిబద్ధతతో గుర్తింపు దక్కించుకున్న, విశ్వసనీయ బ్రాండ్ విక్స్ కాఫ్ డ్రాప్స్ అని తెలిపారు. భారతదేశంలోని బధిరుల సంస్థలకు విద్య, అవగాహన, సేవల అందుబాటును ప్రోత్సహించేందుకు విడుదల చేశారని తెలిపారు. అంకితమైన సంస్థ, ఇండియా సైనింగ్ హ్యాండ్స్‌తో కలిసి విక్స్ ఖోల్ ఇండియా బోల్ చీర్ గీతాన్ని ప్రత్యేక భారతీయ సంకేత భాష వెర్షన్‌ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించిందని తెలిపారు. విక్స్ కాఫ్ డ్రాప్స్ ప్రతిసారీ ఎటువంటి ఖిచ్ ఖిచ్ లేకుండా, జీవితంలోని క్లిష్టమైన క్షణాలలో మాట్లాడేందుకు ఎలా సహాయపడిందో హైలైట్ చేసే ఐకానిక్ క్యాంపెయిన్‌లతో గుర్తింపు దక్కించుకుందని తెలిపారు. యువరాజ్ సింగ్ సహకారంతో మా విక్స్ ఖోల్ ఇండియా బోల్‌గీతం, ఖిచ్ ఖిచ్ రహిత స్వరంతో బిగ్గరగా, ఉల్లాసంగా ఉండేందుకు లక్షలాది మందిని ప్రేరేపించడం, ఈ క్రికెట్ సీజన్ లో తమ జట్టుకు మద్దతునివ్వడం వంటి జోష్‌ను అందించే లక్ష్యాన్ని పెట్టుకున్నట్లు తెలిపారు. ఎన్నికల లోపం ఉన్న క్రికెట్ అభిమానులకు ఈ గీతం ప్రత్యేక వెర్షన్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.

ఈవీఎంల తనిఖీని ఈనెల 10వ తేదీ నాటికి పూర్తిచేయాలి

జిల్లా కలెక్టర్ ఎం. హరి నారాయణన్

విశాలాంధ్ర-నెల్లూరు : ఈవీఎంల తనిఖీని ఈనెల 10వ తేదీ నాటికి పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం. హరి నారాయణన్ సంబంధిత అధికారులకు సూచించారు. స్థానిక రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయ ప్రాంగణంలోని ఈవీఎంల గోడౌన్‌లో గత 15 రోజులుగా ఈవీఎంల పర్యవేక్షణ అధికారి , బెల్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈవీఎంల తనిఖీ ప్రక్రియను బుధవారం జిల్లా కలెక్టర్ మరోసారి పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియలో వినియోగించే ఈవీఎంల తనిఖీ పకడ్బందీగా, జాగ్రత్తగా చేయాలని సూచించారు. గోడౌన్ వద్ద ఎన్నికల కమిషన్ నిబంధనలను తూచ తప్పకుండా పాటించాలన్నారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఈవిఎంల పర్యవేక్షణ అధికారి,మరియు తెలుగు గంగ స్పెషల్ కలెక్టర్ బి.చిన ఓబులేసు ఉన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి
నగర మేయర్ స్రవంతి జయవర్ధన్ ఆదేశం

విశాలాంధ్ర-నెల్లూరు : నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి, ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఇంజనీరింగ్ మేయర్ స్రవంతి జయవర్ధన్ ఆదేశించారు. నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షా సమావేశాన్ని మేయర్ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ స్రవంతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఉన్నత ఆలోచనలతో రూపొందించిన గడప గడపకు కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి వెళ్ళి వివిధ సమస్యలను తెలుసుకోవాలని తెలిపారు. జిల్లా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆదాల ప్రభాకర్‌రెనెరడ్డి, శాసనసభ్యులు అనిల్‌కుమార్ యాదవ్ ప్రత్యేక చొరవ తీసుకొని మంజూరు చేసిన నిధులను నగర పాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనులను కేటాయించినట్లు తెలిపారు.

ఘనంగా ఆంధ్ర అవతరణ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు పట్టణ వైయస్సార్ సీపీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌ండ్డి అమరజీవి పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అవతరణ కోసం నిస్వార్ధంగా తన ప్రాణాలను సైతం ఫణం గా పెట్టి ప్రతి తెలుగు వారి గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న మహా మనిషి అమరజీవి అని కొనియాడారు. అమరజీవి పొట్టి శ్రీరా ములు చేసిన నిస్వార్ధ త్యాగఫలం వలన ఆంధ్ర రాష్ట్ర ఏర్పడిందని తెలిపారు. నిరాడంబరుడు, నిస్వార్ధపరుడు, కార్యదర్శులు అయినా అమరజీవి పొట్టి శ్రీరాములు అందరికీ ఆదర్శప్రాయుడు అని అన్నారు. అలాంటి మహనీ యులు మన ప్రాంతవాసి అయినందుకు మనకు ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు.నేటి యువత అమరజీవి అడుగుజాడల్లో నడవాలని పిలుపు నిచ్చారు. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు కార్యదీక్షపట్టుదలను ప్రతి ఒక్కరూ అలవర్చు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ తోకల కొండయ్య, పట్టణ అధ్యక్షులు షేక్‌రఫీ, గణేశం గంగిరెడ్డి పాల్గొన్నారు.

ఇంటూరి సహకారంతో 2వ బ్యాచ్‌కు ఉచిత కుట్టుశిక్షణ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: పేద మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకొని, కుటుంబాలకు ఆసరాగా నిలవాలన్న సదుద్దేశంతో.. కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని కందుకూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవర ణలో ప్రారంభించిన సంగతి తెలిసిందే. మొదటి బ్యాచ్‌లో 2 నెలల పాటు శిక్షణ పొందిన 60 మంది మహిళలకు, ఇంటూరి నాగేశ్వరరావు ఇటీవల ఉచితంగా కుట్టు మిషన్లు కూడా అందజేశారు. కుట్టు శిక్షణా కేంద్రం నిరంతరాయంగా కొనసాగుతుందని ఇంటూరి నాగేశ్వరరావు గతంలో చెప్పిన విధంగా, 2వ బ్యాచ్‌కు శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ప్రారం భించారు. రెండవ బ్యాచ్‌లో కూడా 60 మందికి శిక్షణ ఇస్తున్నామని, అనంతరం వారికి కూడా ఉచితంగా మిషన్లు అందజేస్తామని నాగేశ్వరరావు తెలిపారు. మహిళలు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, ట్రైనర్లు లలిత, యాస్మిన్ తదితరులు పాల్గొన్నారు.

శానయపాళెంలో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-రాపూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం రాపూరు మండలంలోని శానాయపాళెం సచి వాలయం పరిధిలో శానయపాళం సర్పంచ్ అద్వార్యాన నిర్వహించడం జరిగింది రాపూరు మండల వైఎస్ఆర్ సిపి అధ్యక్షులు పాపకన్ను దయాకర్ రెడ్డి మండల జెసిఎస్ ఇంచార్జీ దందోలు లక్ష్మీనారాయణ రెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో తిరుపతి జిల్లా వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులు, వేంకటగిరి నియోజకవర్గ సమ న్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి పాల్గొన్నారు.గడప గడపకు మనప్రభుత్వం బుధవారం రాపూరు మండలంలోని శానయ పాళం సచివాలయ పరిధిలోని ఆదురుపల్లి, తాతిపల్లి, శానాయపాళెం గ్రామాల్లో మధ్యాహ్నం మూడు గంటలకు గడప గడపకు తిరిగి జగన్మోహన్ రెడ్డి పథకాలన్నీ అందుతున్నాయన్నారు. గడప గడపకు తిరిగి అందని వారికి అధికారులకు అర్హత వున్నవారికి ప్రతి పథకం అందేలా చర్యలు తీసుకోవాలని హెచ్చరికజేశారు. ఈ కార్యక్రమంలో మండల, స్థానికనాయకులు, అధికారులు, వాలంటీర్లు, పాల్గొన్నారు.

నూతన ఆలయ నిర్మాణానికి రూ.20,000 విరాళం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: పట్టణంలోని యర్రగుంటపాలెం శ్రీ కోదండ రామస్వామి నూతన ఆలయ నిర్మాణముకు కందుకూరు తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు మాల్యాద్రి 20000 రూపాయలు చెక్కును విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంటు తెలుగు యువత కార్యదర్శి చుండూరు శ్రీను, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు వేణు, దనేకుల ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు వంట పాత్రల పంపిణీ

విశాలాంధ్ర- ఉలవపాడు : మండల విద్యా వనరుల కేంద్రం ఉలవపాడులో మధ్యాహ్న భోజన పథకం కింద ప్రభుత్వం వంట పాత్రలను పాఠశాలలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కో ఆప్షన్ మెంబర్ షేక్ ఖాదర్ బాషా పాఠశాలల నుండి వచ్చిన ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఖాదర్ భాషా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పాఠశాలలకు నాడు నేడు పథకం ద్వారా మంచి రూములు ,మంచి భవనములు ,పాఠశాల అవసరాలకు సంబంధించిన బల్లలు, గ్రీన్ బోర్డులు, జెవికె కిట్లు మొదలగునవి విద్యార్థుల మెరుగైన విద్యను పొందటానికి అందజేశారన్నారు. ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాతినిధ్యం ఇచ్చిందని తెలిపారు. ఇప్పుడు మధ్యాహ్న భోజన పథకానికి మంచి వంట పాత్రలు నాణ్యమైనవి అందించారని తెలిపారు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఉపాధ్యాయుల ఉద్దేశించి సందేశాన్ని ఇచ్చారు ఎంఈఓ ఎం వి వి ప్రసాద్ రావు మాట్లాడుతూ ఉలవపాడు మండలానికి 63 పాఠశాలలకు నాణ్యమైన వంట పాత్రల ప్యాకేజీ పంపిణీ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. పంపిణీ కార్యక్రమంలో సి ఆర్ పి లు ప్రసాద్, కృష్ణ ,రవి, ధనలక్ష్మి ,అమూల్య ,సుశీల, మరియు ఎం ఆర్ సి సిబ్బంది కంప్యూటర్ ఆపరేటర్ రమాదేవి మరియు శ్రీను పాల్గొన్నారు.

రీ సర్వే పకడ్బందీగా నిర్వహించండి

సకాలంలో పూర్తి చేయండి..జెసి కూర్మనాద్

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట : మండలంలోని పలు గ్రామాల్లో జరుగుతున్న రెండో విడత రి సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కూర్మనాద్ అధికారులను సూచించారు.బుధవారం ఏఎస్పేట మండల తాసిల్దార్ కార్యాలయంలో సర్వేయర్‌లు, వీఆర్వోలు కార్యాలయ సిబ్బందికి ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పనుల గురించి తెలియజేశారు. ఈనెల 20 లోపు డిఎల్ఆర్ కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. అధికారులు నిర్లక్ష్యం వహించకుండా సమిష్టి కృషితో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు .మండలంలోని అక్బరబాద్, చందలూరుపాడు, జమ్మవరం, పందిపాడు, వేల్పులకుంట గ్రామాల్లో రీ సర్వే నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధులత,తాసిల్దార్ హనుక్ బాబు, ఆర్ఐ రవి, డిటి సతీష్, విఆర్వోలు, సర్వేయర్లు పాల్గొన్నారు.